www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 160 | గురువారం | 12, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## చేతి గుర్తుకు ఓటేస్తే చేతకాని సీఎంని
# తెలంగాణ నెత్తిన రుద్దారు

- ఢిల్లీకి అందే మూటలపై తప్ప.. మీరిచ్చిన మాటపై శ్రద్ధ లేదా
- తెలంగాణ బతుకు ఛిద్రం అవుతుంటే ప్రేక్షకపాత్ర వహిస్తారా
- మేము తలుచుకుంటే రాజీవ్ పేర్లు, ఇందిరా విగ్రహాలు ఉంటాయా
- ఈ నీచ సంస్కృతికి సీఎం ఫుల్ స్టాప్ పెట్టకపోతే జరగబోయేది అదే !
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ లేఖ



**హైదరాబాద్, డిసెంబర్11(వార్త వేదిక సూర్య):** ఎన్నికల ముందు చేతికి ఓటు వేస్తే చేతగాని సీఎంను తమ నెత్తిన రుద్దారని తెలంగాణ ప్రజలు మీపై ఆగ్రహంతో ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ యువరాజు రాహును విమర్శించారు. ఆ మేరకు ఆయన రాహుల్‌కు ఘాటు లేఖ సంధించారు. సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన మీ కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది.

మిగతా 2లో..

## అధికారం వస్తుందని పగటి
# కలలు కంటున్నారు

- కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు
- బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది
- తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ

మిగతా 2లో..

## మోహన్‌బాబుకు తెలంగాణ
# హైకోర్టులో ఊరట

- పోలీసులు జారీ చేసిన నోటీసులపై హైకోర్టు స్టే
- పోలీసుల ముందు విచారణకు హాజరయ్యేందుకు ఈ నెల 24వ తేదీ వరకు మినహాయింపు



**హైదరాబాద్, డిసెంబర్11(వార్తవేదిక సూర్య):** మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. మోహన్ బాబుకు పోలీసులు జారీ చేసిన నోటీసులపై హైకోర్టు స్టే ఇచ్చింది. మోహన్ బాబు,

మిగతా 2లో..

## నేటి నుంచి ఫేషియల్
# రికగ్నిషన్ అటెండెన్స్



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** తెలంగాణ సచివాలయంలో డిసెంబర్ 12 నుంచి ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ అమలు కానుంది. సచివాలయంలో పనిచేసే అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి దీనిని వర్తింపజేయనున్నారు. ఔట్ సోర్సింగ్, సచివాలయం హెడ్ నుంచి వేతనాలు పొందే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఫేషియల్ అటెండెన్స్ అమల్లో ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.


## యూపీఎస్సీ మెయిన్స్ 2024 ఫలితాల్లో
# తెలంగాణ అభ్యర్థుల సత్తా

- అభ్యర్థులకు ప్రభుత్వ ఆర్థిక సాయం
- రేవంత్ రెడ్డి అభినందనలు



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** యూపీఎస్సీ మెయిన్స్ 2024 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది తొలి సారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని, ఈ ఏడాది తొలిసారిగా అమలు చేసింది. సింగరేణి సంస్థ అధ్వర్యంలో 135 మందికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వీరికి చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం

మిగతా 2లో..






# పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

- ఐదు వందల మందికి ఒక సర్వేయర్
- 31వ తేదీ నాటికి పరిశీలన పూర్తి చేయాలి
- సామాజిక సర్వేకు తుదిగడువు 13వ తేదీ
- 14వ తేదీన సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో సహపంక్తి భోజనం
- 15,16 తేదీల్లో జరిగే గ్రూప్ -2 పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు
- కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ ,హౌసింగ్. సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్11(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్. సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన , గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ, మెస్ ఛార్జీలపెంపు, సామాజిక సర్వే తదితర అంశాలపై బుధవారం సచివాలయం నుంచి ముఖ్యమంత్రి సలహా దారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ " ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31వతేదీ లోగా పూర్తిచేయాలి. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలి, ప్రతి ఐదు వందల మందికి ఒక ఉద్యోగి ( సర్వేయర్) ను నియమించుకోవాలి. సర్వే లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలి, రాష్ట్రంలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలి, ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ఆ ముందు రోజు రాత్రి గ్రామంలో చాటింపు చేయాలి. అంతేగాక స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్‌లు ప్రణాళికలు రూపొందించుకోవాలి, ఏ ఒక్క దరఖాస్తును విడిచిపెట్టకుండా చిన్న చిన్న పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలి, సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్ లు సమీక్షించాలి, ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియ ఈ ఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం "కలెక్టర్‌లకు

మిగతా 2లో..

## చరిత్రలో ఏ రోజు
# జై తెలంగాణ అనలేదు

- తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ
- రేవంత్ రెడ్డి ఉద్యమంలో పాల్గొనలేదు
- తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు
- డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటనకు కారణం కేసీఆర్
- ఎవరో దయతోనో తెలంగాణ రాష్ట్రం రాలేదు
- తెలంగాణ ఉద్యమం, అమరులను అవమానపరుస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, డిసెంబర్11(వార్త వేదిక సూర్య):** సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై

మిగతా 2లో..



## గ్రూప్-2 పరీక్షలకు
# టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

- ఈనెల 15, 16న జరగనున్న పరీక్షలు
- హాల్‌టికెట్ల జారీలో ప్రత్యేక చర్యలు
- జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్ల కేటాయింపు

**హైదరాబాద్, డిసెంబర్11(వార్త వేదిక సూర్య):** గ్రూప్- 2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగే ఈ పరీక్షల కోసం సెంటర్ల వద్ద పకడ్బందీ చర్యలను చేపట్టనుంది. మరోవైపు ఇప్పటికే

మిగతా 2లో..



# పెరిగిన ఎన్నికల ఖర్చు సమాజానికి చేటు!

- శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్11(వార్త వేదిక సూర్య):** ఎంసీఆర్‌హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్‌లో తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఏర్పాటు లేజిస్లేచర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ను తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన సభ

మిగతా 2లో..

# ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..



- సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం
- శరద్ పవార్‌తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబర్11 (వార్త వేదిక సూర్య):** ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. అవకతవకలు, అనుమానాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కూటమి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మధ్య మంగళవారం జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మహారాష్ట్రలోని హడప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్సీపీ-శరద్ పవార్ నేత

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com

వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి సూచించారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకొనే విద్యార్థుల మెస్ ఛార్జీలను ఒక్కసారి కూడా పెంచలేదు. మా ప్రభుత్వం ఏడాది లోపే 40 శాతం మెస్ ఛార్జీలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల 7.65 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగింది. కలెక్టర్లు తరచూ హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు అందించే సరుకుల క్వాలిటీ, క్వాంటిటీపై ప్రధానంగా దృష్టి సారించాలి. ఈనెల 14వ తేదీన మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,పార్లమెంటు సభ్యులు స్థానికంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను సందర్శించి అక్కడే విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తాం. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొనాలి.

**సామాజిక సర్వే:** రాష్ట్రంలో 1కోటీ 16 లక్షల కుటుంబాలకు గాను 1కోటీ 12 లక్షల కుటుంబాల సామాజిక సర్వే (99.09 శాతం) పూర్తిచేయడం జరిగింది. ఇందుకు కృషి చేసిన అధికారులకు ముఖ్యమంత్రి గారి తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈనెల 13వ తేదీ సామాజిక సర్వేకు తుదిగడువు. ఆ తర్వాత ప్రజా పాలన సేవా కేంద్రాలలో కూడా కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసు కోవచ్చు. ఈనెల 15, 16 తేదీలలో జరిగే గ్రూప్-2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## పెరిగిన ఎన్నికల ఖర్చు సమాజానికి చేటు!

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గెలిచిన తరువాత ప్రమాణస్వీకారం రోజునే ఐడి కార్డ్ తో పాటు రూల్స్ అండ్ రెగులేషన్స్ పుస్తకాలు ఇస్తాం కానీ వాటిని ఎవరు కూడా చదవడం లేదు.

ప్రస్తుతం ఎన్నికల ఖర్చు కూడా విపరీతంగా పెరిగింది. ఇది సమాజానికి మంచిది కాదు. అతి సామాన్యుడు కూడా పోటీ చేసే విధంగా ఉండాలి. రాజకీయాల్లో ఉన్నప్పుడు విమర్శలు రావడం సహజం కానీ ఆ విమర్శలకు భయపడకుండా ప్రతివిమర్శతో ముందుకు వెళ్ళాలి. చట్ట సభలను ఎన్ని రోజులు అయినా నడిపించడానికి సిద్ధంగా ఉన్నాం. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.... చట్టాల రూపకల్పనతో పాటుగా అనంతరం వాటి అమలు తీరు, ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడు తున్నాయని కూడా చర్చించాల్సిన అవసరం ఉంటుంది.

శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ లేజిస్లేచర్ మీటింగ్ కి పార్టీలకు ఎలాంటి సంబంధం లేదు. బి ఆర్ యస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాకపోవడం శోచనీయం. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని ఎక్కువ రోజులు నడిపితే అంత మంచిది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డాక్టర్ నరసింహా చార్యులు, 65 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

## మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

మంచు మనోజ్ పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. ఇరువురికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. రాచకొండ పోలీసులు తనకు ఇచ్చిన నోటీసులపై స్టే ఇవ్వాలని కోరుతూ మోహన్ బాబు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం రాచకొండ పోలీసులు జారీ చేసిన నోటీసులపై స్టే ఇచ్చింది.

పోలీసుల ముందు విచారణకు హాజరయ్యేందుకు ఈ నెల 24వ తేదీ వరకు మినహాయింపు ఇచ్చింది. జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. మోహన్ బాబుపై నమోదైన కేసులను ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు వివరించారు. పరస్పర ఫిర్యాదులతో కేసులు నమోదైనట్లు తెలిపారు. నిన్న జర్నలిస్ట్‌పై దాడి కేసులో మోహన్ బాబుపై మరో క్రిమినల్ కేసు నమోదైందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వ్యవహారంలో పోలీసుల నోటీసులు అందుకున్న మంచు మనోజ్ ఈ రోజు విచారణకు హాజరయ్యారని కోర్టుకు తెలిపారు.

మోహన్ బాబు ఇంటి వద్ద గస్తీ ఏర్పాటు చేయాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరారు. అయితే నిత్యం గస్తీ ఏర్పాటు చేయడం కుదరదని.. రెండు గంటలకు ఓసారి పోలీసులు అక్కడి పరిస్థితులను గమనించి వస్తారని ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. దీంతో.. రెండు గంటలకోసారి పోలీసులు మోహన్ బాబు ఇంటి వద్దకు వెళ్లాలని హైకోర్టు ఆదేశించింది.

## యూపీఎస్సీ మెయిన్స్ 2024 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థుల సత్తా

(మొదటి పేజీ తరువాయి)

సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్, బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాం జలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల అంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ మెయిన్స్ క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులంద రికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.






# చేతి గుర్తుకు ఓటేస్తే చేతకాని సీఎంని తెలంగాణ నెత్తిన రుద్దారు

(మొదటి పేజీ తరువాయి)

చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది మీరు చేతులు దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం దాకా సంక్షోభంలో కూరుకుపోతోంది.

ఎన్నికల టైంలో మీరు ఊరురా తిరిగి ఊదరగొట్టిన గ్యారెంటీలన్నీ గారడీలేనని మీ ఏడాది పాలన చూస్తే అర్థమైపోయింది. మీరు చేసిన డిక్లరేషన్ల పట్ల మీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయింది. మేనిఫెస్టోలో మీరిచ్చిన 420 హామీలు.. కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్ లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయింది. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాదిపాటు పత్తా లేకుండా పోయిన మీకు, మీ పార్టీకి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయింది.

ప్రగతిపథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవు తుంటే తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు. సీఎం ఢిల్లీకి పంపే మూటలపై మీకున్న శ్రద్ధ, మీరు ప్రజలకు మీరిచ్చిన మాటపై లేకపోవడం నయవంచన, ద్రోహం కాక మరేంటి.

ఏడాది పాలనలో ఏ పేజీ తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చిచెప్పారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకు చిత్రం ఛిద్రమవుతుంటే మీరు ప్రేక్షకపాత్రకే పరిమితమైన వ్యవహారంపై ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది.

కాంగ్రెస్ కు అధికారమిస్తే ఏకకాలంలో రైతులందరికీ డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నీటిమూటే అయ్యింది. రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవసరమైతే తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. అది కూడా నాలుగు విడతలుగా ఊరించి ఊరించి ఉసూరుమనిపించడంతో.. ఇప్పటికే దాదాపు 620 మంది రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయిన ప్పటికీ ముఖ్యమంత్రిలో చలనం లేదు.. కాంగ్రెస్ సర్కారులో కనీస మానవత్వం లేదు.

బీఆర్ఎస్ హయాంలో అప్రతిహతంగా కొనసాగిన పెట్టుబడి సాయానికి కాంగ్రెస్ రాగానే బ్రేకులు వేశారు. బీఆర్ఎస్ సిద్ధం చేసిన రైతుబంధు నిధులను ఒకసారి విడుదల చేశారే తప్ప.. ఏడాదైనా మీరు చెప్పిన రైతుభరోసాను అసలు మొదలే పెట్టలేదు. వానాకాలం సీజన్ లో పెట్టుబడి సాయాన్ని మొత్తానికే ఎగ్గొట్టి రైతాంగాన్ని నిలువునా ముంచారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, కౌలు రైతులకు కూడా రైతుభరోసా కింద 15 వేలు, రైతు కూలీలకు 12 వేల చొప్పున ఇస్తామన్న హామీకి ఏడాదైనా అతీ గతీ లేదు. ఎన్నికల ప్రచారంలో వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మబలికి, తీరా గద్దెనెక్కాక సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కిన మీ సన్నాసి ప్రభుత్వ నిజస్వరూపాన్ని రైతులు అర్థం చేసుకున్నారు.

కాంగ్రెస్ ను నమ్మితే రైతుకు గోస తప్ప భరోసా లేదని తొలి ఏడాది పాలనలోనే తేల్చి చెప్పారు. బోనస్ మాట దేవుడెరుగు కనీసం పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర లేక "సాగు" మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. విత్తనాలు, ఎరువుల కోసం మళ్లీ క్యూలైన్లో చెప్పులు, పాసు పుస్తకాలు పెట్టే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ సర్కారును చూసి అన్నదాతలు అసహ్యించుకుంటున్నారు.

అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ వేసి.. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరిచ్చిన హామీ గంగలో కలిసిపోయింది.

ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భర్తీ చేసిన ఉద్యోగాలు కేవలం 12,527 మాత్రమే. అంటే తెలంగాణ యువతకు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అక్షరాలా 1,87,473 ఉద్యోగాలు బాకీ ఉందనే విషయాన్ని తెలంగాణ యువత మరిచిపోలేదు.

యువతకు ఇస్తామన్న 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఏమయ్యాయని తెలంగాణ సమాజం మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తోంది. ఇక అశోక్ నగర్ లో నిరుద్యోగులతో ఫోటోలకు ఫోజులుకొట్టి అడ్రస్ లేకుండా పోయిన మీరు కూడా కాంగ్రెస్ చేసిన మోసంలో భాగస్వాములేనని యువత బలంగా నమ్ముతోంది.

ఎన్నికల ప్రచారంలో ఆడబిడ్డలకు అరచేతిలో వైకుంఠం చూపించి నిలువునా మోసం చేశారు. అరకొరగా నడిచిన ఫ్రీ బస్సు స్కీమ్ తప్ప మహిళలకు ఒరిగిన ప్రయోజనం ఒక్కటీ లేదు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ .2500 హామీకి 365 రోజులు గడిచినా మోక్షం లేదు. నయా పైసా ఇచ్చే దిక్కులేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మీ ఢిల్లీ పార్టీ చేసిన ప్రకటనలోని డొల్లతనాన్ని తెలంగాణ ఆడబిడ్డలు పసిగట్టేశారు.

కల్యాణలక్ష్మి పథకానికి తోడు తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టి.. చివరికి అసలు పథకానికి కూడా ఎసరు పెట్టిన దగుల్బాజీ పాలన మీది. ఏడాది కాలంగా కల్యాణలక్ష్మి సాయం అందని పేద తల్లిదండ్రులు కాంగ్రెస్ కు శాపనార్థాలు పెడుతున్నారు.

వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లను 4 వేలకు పెంచుతామని, దివ్యాంగుల పించన్ ను 6 వేలు చేస్తామని ఇచ్చిన హామీ ఏడాదైనా అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దగాకోరు విధానాలకు నిదర్శనం. ఇచ్చే పించన్లలో కూడా రెండు నెలలు ఎగ్గొట్టి నిరుపేదల నోటికాడి బుక్కను లాగేసుకున్న కాంగ్రెస్ సర్కారుకు వారి పాపం తగలక మానదు.

ఓవైపు కూల్చివేతలే కాదు.. బూటకపు ఎన్ కౌంటర్ల పేరిట కాల్చిచంపుతున్న కాంగ్రెస్ సంస్కృతిని మరోసారి తెలంగాణలో అమలుచేయడం దిగ్భ్రాంతి కారం. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్టుగా సాగుతున్న మీ పాలనా తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోంది. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువుచేసింది.

ఓవైపు అల్లుడి ఫార్మా కంపెనీ కోసం, మరోవైపు అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కోసం సొంత నియోజకవర్గం కొడంగల్ లో సీఎం బలవంతంగా భూములు లాక్కునే కుట్రను దళిత, గిరిజన ఆడబిడ్డలు ఢిల్లీ వేదికగా ఎండగట్టినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిరాలేదు. ఫార్మా విలేజ్ ప్లాన్ బెడిసికొట్టిందనే కక్షతో ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట మీ ప్రభుత్వం మరో కుతంత్రాన్ని తెరపైకి తెచ్చి పచ్చని భూముల్లో చిచ్చుపెట్టే పన్నాగాలను ప్రజలు మరోసారి తిప్పికొట్టడం ఖాయం.

అతి తక్కువ కాలంలో అత్యధిక ప్రజాధనాన్ని లూటీచేసిన సర్కారుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఓ చీకటి చరిత్రను లిఖించింది. సీఎం బావమరిదికి కట్టబెట్టిన అమృత్ టెండర్ నుంచి మొదలుకుంటే.. 1100 కోట్ల పౌరసరఫరాల స్కామ్, మంత్రి పొంగులేటి కుమారిడికి అప్పజెప్పిన కొడంగల్ లిఫ్ట్ పనుల దాకా.. అడుగడుగునా వేల కోట్ల అవినీతే తాండవిచ్చింది.

ఇక మూసీ బ్యూటిఫికేషన్ పేరిట ఏకంగా లక్షన్నర కోట్లకు ముఖ్యమంత్రి రేవంత్ వేసిన స్కెచ్ ను చూసి యావత్ సమాజం నివ్వెరపోయింది. గోదావరి జలాలను మూసీకి తరలించే అంచనాలను 1100 కోట్ల నుంచి 5500 కోట్లకు అమాంతం పెంచేయడం మీ దోపిడీకి పరాకాష్ట. ఈ స్కాములే తాచుపాములై మీ కాంగ్రెస్ ను వెంటాడటం ఖాయమని ఘంటాపథంగా చెబుతున్నాను.

ఇక ఎప్పుడు చూసినా రాజ్యాంగ విలువలు వల్లెవేసే మీకు, ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధనను ఉల్లంఘించి తన బావమరిదికి లబ్ది చేకూర్చిన సీఎంను తప్పించే దమ్ముందా అని తెలంగాణ సమాజం పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నా. ఓవైపు సీఎంతో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న మీకు రాజ్యాంగాన్ని తాకే నైతిక హక్కు కూడా లేదని స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. కాంగ్రెస్ కు అధికారమిస్తే తెలంగాణకు అంధకారమేనని చేతల ద్వారా నిరూపించిన మీ పార్టీని చరిత్రే కాదు.. భవిష్యత్తు కూడా క్షమించదు.

ఉద్యమంలో కోట్లాది మందిలో స్ఫూర్తినింపిన తెలంగాణ తల్లి దివ్య, భవ్య స్వరూపాన్ని అవమానించి, ప్రజలపై కాంగ్రెస్ తల్లిని బలవంతంగా రుద్దే ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి చేస్తున్నాడు. ఒకప్పుడు బలిదేవత అని సోనియాగాంధీని తిట్టిపోసి, ఇప్పుడు చిల్లర పన్నాగాలకు తెరలేపాడు. తలరాతలు మారుస్తానని గద్దెనెక్కి తెలంగాణ తల్లిని, తెలంగాణ అస్థిత్వ ఆనవాళ్లను మార్చే కుటిల యత్నాలకు పాల్పడుతున్నాడు. ఈ నీచమైన, భావదారిద్ర్య చర్యలు భవిష్యత్తులో మీ పార్టీ మెడకే చుట్టుకోవడం ఖాయమని స్పష్టమైన హెచ్చరిక చేస్తున్నాను.

గత పదేళ్లు మేము తెలంగాణ పునర్నిర్మాణంపై దృష్టిపెట్టాం తప్ప.. పనికి మాలిన ఆలోచనలు చేయలేదు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడు.

అందులో భాగంగానే కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్ ని అధికార చిహ్నం నుంచి తొలగించాడు. తాజాగా తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ తల్లిని తెలంగాణ ప్రజలపై బలవంతంగా రుద్దే కుట్ర చేశాడు. . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం-అమరవీరుల స్తూపం మధ్య తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో తెలంగాణ సమాజం యావత్తు వ్యతిరేకించినా, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని బలవంతంగా ప్రతిష్టింపజేశాడు.

ఆత్మగౌరవం, స్వయంపాలన నినాదాలతో సాధించుకున్న తెలంగాణలో ఈ విష సంస్కృతిని తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదు.

సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోండి. మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ అంటే గౌరవం ఉన్నప్పటికీ.. కేవలం రేవంత్ రెడ్డి చేసిన ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రతి స్పందనగా అసలైన తెలంగాణ చరిత్రను, సంస్కృతిని, ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపైన, తెలంగాణ సమాజంపైన ఉన్నది.

ప్రజల ఆశీస్సులతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ మరియు ఇతర కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ప్రతి సంస్థ పేరును మార్చడంతో పాటు తెలంగాణ సచివాలయం ముందు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మీ పార్టీ కార్యాలయమైన గాంధీభవన్ కు సకల మర్యాదలతో సాగనంపు తామని నాలుగు కోట్ల ప్రజల సాక్షిగా స్పష్టంచేస్తున్నాను.

## గ్రూప్-2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

హాల్ టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు టీజీపీఎస్సీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభ్యర్థుల ఇబ్బందులను నివృత్తి చేసేందుకు జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఫోన్ నెంబర్లతో కూడిన జాబితాను వెబ్ సైట్ లో విడుదల చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ-మెయిల్ సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్-2 ఎగ్జామ్ లో భాగంగా. మొత్తం 4 పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది.ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు.

## ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడికి అనూహ్య పరాభవం ఎదురైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్లు కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరోపణలు ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థిస్తోంది. సమర్థవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది. తమరు ఓడిపోతేనే సందేహాలా?, గెలిచినప్పుడు ట్యాంపరింగ్ జరగలేదా? అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించారు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీంకోర్ట్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

## కొండాపూర్ ఫ్లైఓవర్, గచ్చిబౌలి రోడ్డు విస్తరణ నిధులు పెంపు

### రూ.446.13 కోట్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, డిసెంబర్11(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ నగరంలోని కొండాపూర్ వైపు నుంచి ఓఆర్ఆర్ వరకు ఆరు లేన్ల ఫ్లైవర్ (ఇరు వైపుల) నిర్మాణం, గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ నుంచి గ్యాస్ కంపెనీ గుండా గచ్చిబౌలి జంక్షన్ వరకు 120 అడుగుల మేర రోడ్డు విస్తరణ పనులకు గతంలో మంజూరు చేసిన రూ.435 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. రూ.11.13 కోట్ల మేర స్వల్పంగా పెంచి మొత్తం రూ.446.13 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించింది.

ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ విజ్ఞప్తిని జాగ్రత్తగా పరిశీలించిన అనంతరమే గతంలో మంజూరు చేసిన నిధులను సవరించి నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఆర్థిక శాఖ అనుమతితో ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు వివరించింది. ఈపీసీ (ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపట్టనున్నట్టు పేర్కొంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్మాణ పనులకు అవసరమైన తదుపరి చర్యలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తీసుకుంటారని వివరించింది. కాగా 'వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం' (ఎస్ఆర్‌డీపీ) కింద ఈ ఫ్లైఓవర్, రోడ్డు విస్తరణ పనులను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్మించనుంది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే మొదలుకానున్నాయి. ఈ నిర్మాణాలకు పూర్తయితే నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు మరింత తగ్గనున్నాయి.

## అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ అనలేదు.. ఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా. తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు.

50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్యమాభివందనాలు తెలిపారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. కోటి రూపాయల కన్నా, కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న, బతుకమ్మను తీసేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడమే అని, ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరిస్తూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి హృదయపూర్వక ఉద్యమాభినందనలు తెలుపుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం.

అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చటం అంటే తెలంగాణ ప్రతీకలను మార్చటమేనని, శిల్పుల గిరాకీ కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు అదే శిల్పులు 'నాడు కేసీఆర్ ప్రభుత్వంతో ఖర్చుపెట్టించారు..ఈనాడు ఈ ప్రభుత్వంతో ఖర్చుపెట్టిస్తున్నారు' అని వాపోయారు. తెలంగాణ సాంస్కృతిక సోయిలేనివాళ్లే వెయ్యేండ్ల బతుకమ్మను లేకుండా చేశారని మంగళవారం ఆయన 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తేల్చిచెప్పారు. రాష్ట్రంలో మరోసారి ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో 30 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. అయినా విషాహారం సంఘటనలు మళ్లీ ఎందుకు జరుగుతున్నాయి సీఎం రేవంత్ రెడ్డి గారూ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మీ అసమర్థత బయటకు వస్తదనే కదా గురుకుల బాటలో మేము పాఠశాలలను తనిఖీ చేస్తే మా మీద కేసులు పెట్టి మీ మతిలేని మంత్రులను, ఎమ్మెల్యేలను మా పై ఉసిగొల్పిండ్రు? మీకు చేతకాక పోతే గద్దె దిగండి కానీ, దయచేసి మా పేద పిల్లలను విషాహారంతో చంపకండి అని రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.





## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్‌ని

# ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..

**పాలకవర్గం..అధికారులు..రైతులు..వర్తకులు..హమాలీలు..**
**అంతా కలిసి ఒక కుటుంబంలా పనిచేస్తాం : మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**

ఎల్‌బినగర్, డిసెంబర్ 11(వార్త వేదిక సూర్య):
ఎంతో కాలం నుండి పెండింగ్‌లో హమాలీలకు అందరికి గుర్తింపు లైసెన్సులు అందచేసిన పాలకవర్గం.

బుధవారం బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన 2 వ పాలకవర్గం సాధారణ సమావేశం.ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించడం జరిగింది.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. రైతులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నదే పాలకవర్గం ఉద్దేశమని అన్నారు.మార్కెట్ ని అందరి సహకారంతో అభివృద్ధి పదంలో నడిపిస్తామని అన్నారు.

కొహెడ ప్రాంతంలో దాదాపు 2000 కోట్లతో నూతన సమీకృత మార్కెట్ చేపడతామని ప్రకటించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారికి పాలకవర్గం ధన్యవాదములు తెలియచేస్తూ తీర్మానం చేసింది.

మార్కెట్ పరిధిలోకి వచ్చే రైతు బజార్లను.ఎన్టీఆర్ నగర్ మార్కెట్ లను ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు.రైతుల సలహాలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, బాస్కర చారి,మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి,మచ్చేందర్ రెడ్డి,అంజయ్య,మేకంలక్ష్మి, రఘుపతి రెడ్డి,గణేష్ నాయక్,నరసింహ,నవరాజ్,గోవర్ధన్ రెడ్డి,వెంకట్ గుప్తా,ఇబ్రహీం తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి .శ్రీనివాస్,ఇతర అధికారులు హర్షవర్ధన్,రాజ్ కుమార్,విజయ్ మురళి పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు

హైదరాబాద్, డిసెంబర్11(వార్త వేదిక సూర్య):
సికింద్రాబాద్ కుమ్మరి గూడలోని శ్రీముత్యాలమ్మ గుడిలో అమ్మవారి పునఃప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గతంలో సికింద్రాబాద్ ఆలయంలో జరిగిన సంఘటన దురదృష్టకరమని.. వెంటనే ప్రభుత్వం స్పందించి స్థానిక శాసన సభ్యుడి విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విగ్రహ పునఃప్రతిష్ఠ చేయడం జరిగిందన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందజేసే విధంగా వేద పండితులతో పునఃప్రతిష్ఠ చేసుకొని దేవదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎక్కడైనా





దేవాలయాలు, ప్రార్థన మందిరాల పట్ల రాజకీయం చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఆ ముత్యాలమ్మ వారికి రెండు చేతులు జోడించి ప్రజలంతా సుఖ సంతోషాలతో.. ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. దేవాలయాలను కాపాడుకోవాలి.. విద్రోహం జరిగినపుడు అందరం కలిసి ఎదుర్కోవాలి కానీ రాజకీయాలు తగదు అన్నారు. ప్రజల విశ్వాసం కాపాడేలా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా తెలియజేశారు.

అనంతరం ముత్యాలమ్మ ఆలయంలో మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అమ్మవారి ఆలయాన్ని ప్రభుత్వ ఖర్చుతో నిర్మించడంతో పాటు.. పంచలోహ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కొంతమంది రాజకీయ లబ్ధికోసం మత విద్వేషాలను రెచ్చగొట్టడం మానుకోవాలని హెచ్చరించారు. శ్రీ ముత్యాలమ్మ తల్లిని బీజేపీ ఎంపీ ఈటెల దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఆలయంపై దాడి చేసిన వారిని ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

## మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రినిని సందర్శించిన కెఎల్ఆర్

**సీబీపీ ఆధునిక యంత్రాన్ని డొనేట్ చేసిన కెఎల్ఆర్,ట్రస్ట్**
**డయాలసిస్ యంత్రాలు, బ్లడ్ స్టోరేజ్ ఫ్రీజర్ కు డాక్టర్లు వినతి**
**ఆస్పత్రి సేవలపై రోగులతో మాట్లాడిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి**

మహేశ్వరం,డిసెంబర్ 11(వార్త వేదిక సూర్య):
మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్ని చికిత్సలు







అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. హాస్పిటల్ ని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి కెఎల్ఆర్, సందర్శించారు.

ఈ సందర్భంగా కేఎల్ఆర్, మాట్లాడుతూ... ఆసుపత్రికి అవసరమైన వైద్య సదుపాయాలు, డయాలసిస్ యంత్రాలు 5 నుంచి 10కి పెంచేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. తక్షణం అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులు కెఎల్ఆర్, ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయాలని తన వ్యక్తిగత సిబ్బందిని లక్ష్మారెడ్డి, ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఒత్తుల రఘుపతి,కిషన్ నాయక్, కాకి ఈశ్వర ముది రాజ్, బంగారు గళ్ళ లాజర్, కటికల పరమేష్, కర్రోళ్ల రాములు, స్వర్ణకంటి సుభాష్, ఇజ్రాయిల్, ఏనుగు జంగారెడ్డి, ఆవుల యాదయ్య, వెయ్యలదేవేందర్,సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## చదువును మించిన ఆయుధం మరొకటి లేదు కెఎల్ఆర్

- **పేదరికం పోవాలంటే విద్యార్థులకు మంచి విద్య అందించాలి**
- **హాస్టల్ వసతి గృహాల్లో అన్ని సౌలతులు కల్పిస్తాం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**
- **మహేశ్వరం పట్టణంలో మోడల్ స్కూల్ సహా ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ సందర్శించిన కేఎల్ఆర్.**

మహేశ్వరం, డిసెంబర్ 11(వార్త వేదిక సూర్య):
మహేశ్వరం మండల కేంద్రంలో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లల్లో విద్యార్థులకు అన్ని సౌలతులు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, సిద్ధంగా ఉన్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. మహేశ్వరం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా మోడల్ స్కూల్, టీజీ ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ వసతి గృహాలను పరిశీలించారు. మంచి విద్యను



అందించి ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కిచ్చెన్నగారు తెలిపారు.
చదువుకు మించిన గొప్ప ఆయుధం మరొకటి లేదని.పేదరికం పోవాలన్నా మంచి విద్య ఉండాలని విద్యార్థులకు కెఎల్ఆర్ సూచించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ, వాటర్, లైట్స్, ఫర్నిచర్, సీసీ కెమెరాలు సహా ఇతర వసతులు కల్పించాలని స్కూల్ టీచర్స్.



కేఎల్ఆర్, కు విజ్ఞప్తి చేశారు.
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అన్ని వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, ఏనుగు జంగారెడ్డి, వత్తుల రఘుపతి, ఇజ్రాయిల్, ఆవుల యాదయ్య, మురళీధర్ రెడ్డి ,నడికుడి శివ, రాజు నాయక్,మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.






## సీనియర్ జర్నలిస్టు ఒత్తుల రఘుపతి జన్మదిన వేడుకలు

**మహేశ్వరం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా రఘుపతి జన్మదిన వేడుకలు**
**జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మహేశ్వరం సీనియర్ జర్నలిస్టులు**

మహేశ్వరం, డిసెంబర్ 11(వార్త వేదిక సూర్య):
మహేశ్వరం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో మహేశ్వరం సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి జన్మదిన వేడుకలను మహేశ్వరం ప్రెస్ క్లబ్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘుపతి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్



చేసి శుభాకాంక్షలు తెలిపారు.రఘుపతిని మహేశ్వరం జర్నలిస్టులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రఘుపతి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని జర్నలిస్టు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు జగన్మోహన్ రెడ్డి, బంటు వెంకటేష్,గాజుల నరసింహ,తడక నర్సింహా, చంద్రశేఖర్, వెంకటేష్,రాజేశ్వరి,శ్రీను,నాగేష్ భాస్కర్, ప్రభాకర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందడం అభినందనీయం

**సౌత్ ఇండియన్ ఫిల్టర్ కాఫీ షాపు ప్రారంభం**
**మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి**

చౌటుప్పల్, డిసెంబర్ 11(వార్త వేదిక సూర్య):
నిరుద్యోగ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకోవడం అభినందనీయమని చౌటుప్పల్ మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ




మార్కెట్ మడిగలలో నూతనంగా ఏర్పాటుచేసిన సౌత్ ఇండియన్ ఫిల్టర్ కాఫీ షాపును జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్ తో కలిసి ప్రభాకర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కాఫీ షాపు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, షాది ఖానా చైర్మన్ కరీం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, నాయకులు ఊదరి నరసింహ, పెద్దగోని రమేష్, మాధగోని శేఖర్, బొంగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి వీధి నాటకోత్సవాలను జయప్రదం చేయాలి

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవర్ధన్**

చౌటుప్పల్, డిసెంబర్ 11(వార్త వేదిక సూర్య):
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈ నెల 13, 14 తేదిలలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లాస్థాయి వీధి నాటకోత్సవాలను జిల్లా వ్యాప్తంగా కళాకారులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారు గోవర్ధన్ కోరారు. చౌటుప్పల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోవర్ధన్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రజా కళాకారుల చేత వీధి నాటకోత్సవాలు షాట్ (సప్ధర్ హ్మాస్మి ఓపెన్ దియేటర్) నిర్వహించడం జరుగుతుందని, ప్రజా సమస్యల్ని ఆట, పాట కళారూపాల్లో ప్రదర్శిస్తూ ప్రభుత్వాలు అవలంబించే



ప్రజావ్యతిరేక విధానాలని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వీధి నాటకోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వీధి నాటకోత్సవాల్లో నాటికలు, నృత్యాలు, పల్లె సుద్దులు, యక్షగానం, ఒగ్గు కథ గ్రామీణ వృత్తి కళాకారుల చేత అనేక రూపాల్లో కళా ప్రదర్శనను నిర్వహించడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా కళాభిమానులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్, జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, రాష్ట్ర కమిటీ సభ్యులు దేశాపాక రవి, జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి శ్రీరాములు, జిల్లా నాయకులు తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గురువారం
12, డిసెంబర్ 2024

www.varthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఏజేఆర్ ఫౌండేషన్ పెళ్లికానుక

**వలిగొండ డిసెంబర్ 11 (వార్త వేదిక సూర్య):**
మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ శంకరయ్య ల కుమార్తె రేఖ వివాహం భువనగిరి మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో గల జేజేఆర్ ఫంక్షన్ హాల్ లో మరియు అదే గ్రామానికి చెందిన వట్టిపల్లి మంగమ్మ రఘుపతి కుమార్తె మౌనిక వివాహం వలిగొండ పట్టణ కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో బుధవారం జరగగా వివాహ వేడుకలకు హాజరైన ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి పెళ్లికూతుళ్లను ఆశీర్వదించి చెరో పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కు పంపిణీ

**వలిగొండ, డిసెంబర్ 11 (వార్త వేదిక సూర్య):**
మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన కందుల కృష్ణమూర్తి ఇటీవల బ్యాక్ పెయిన్ సర్జరీ నిమిత్తం పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆపరేషన్ నిమిత్తం విడుదలైన 2 లక్షల ఎల్ఓసి చెక్కును స్థానిక



శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాదా లావణ్య శంకర్ గౌడ్, ఉక్కుర్తి స్వామి, కందుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ టాయిలెట్స్ డే కాంపెయిన్

**తుర్కపల్లి, డిసెంబర్ 11 వార్త వేదిక సూర్య:**
వరల్డ్ టాయిలెట్స్ డే కాంపెయిన్, హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామపంచాయతీ లో వ్యక్తిగత మరుగుదొడ్డిని పరిశుభ్రంగా నిర్వహిస్తున్న కుటుంబాలను అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ ,ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరల్డ్ టాయిలెట్స్ డే ను ఉద్దేశించి గ్రామాల్లో ప్రజలందరూ కూడా



తమ యొక్క మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త ,పొడి చెత్తను వేరువేరుగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అందించాలని, ప్రతి ఇంటి బయట ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని అన్నారు. తద్వారా బృగర్భ జలాలు పెరుగుతాయని తద్వారా భవిష్యత్తు తరాలకు నిరంధించిన వారం అవుతామని అన్నారు. గ్రామంలోని ప్రజలందరూ కూడా మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొనుటకు వీధుల్లో ఎక్కడ కూడా చెత్త, నీరు నిలువ ఉండకుండా తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో లింగంపల్లి నరసయ్య ,పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

### కాసం సంపత్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన సుద్దాల గ్రామం.**

**చిన్న స్వాములు కాసం మాన్విక్, కాసం విలోహిత్ ఈ ఇద్దరు చిన్న స్వాముల ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.**

**యాదగిరిగుట్ట వార్తవేదిక డిసెంబర్ 11:**
బుధవారం సుద్దాల గ్రామంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు మరియు సుద్దాల గ్రామ ప్రజలు.
భక్త సంద్రంలో ముంచిన భజన స్వామియే శరణం అయ్యప్ప పూజలు స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో కాసం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సుద్దాల గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు.అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండి ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం నెయ్యాభిషేకం నిర్వహించారు.



పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పదునెట్టం బడిపై దీపాలు వెలిగించారు.సుమారు వందలాది మంది భక్తులు



కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.
ఈ కార్య క్రమంలో ఈ కార్యక్రమంలో గురుస్వామి మధుసూదన్, బీరప్ప, సాయిబాబా,, కుమార్, డాక్టర్ కృష్ణ, జనార్ధన్, నరహరి, రాజు అదేవిధంగా గ్రామ పెద్దలు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీద పండరి, మిరియాల ఐలయ్య, మొగులూరు, కాసం నగేష్, మధు, డాక్టర్ యాదగిరి, తల్లం యాదగిరి, సత్తయ్య, శ్రీకాంత్, సందీప్, కాసం సత్తయ్య గీతారాణి వారి ఆధ్వర్యంలో ఈ పూజలు ఘనంగా జరిగినాయి అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు వివిధ శాఖల అధికారులు భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు ఇందిరా శక్తి పథకం ద్వారా రుణాల మంజూరిపై దృష్టి పెట్టాలి : కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):**
మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్లో బ్యాంకర్లతో డీసీసీ సమావేశం నిర్వహించారు
ఇందిరా మహిళా శక్తి సంఘాలకు , ఎస్సీ కార్పొరేషన్ బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ,ఇందిరా క్రాంతి వంటి ప్రాధాన్యత గల పథకాల కింద రుణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు.
ఇందిరా మహిళా శక్తి సంఘాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి బ్యాంకులు సహకారాలు అందించాలని అన్నారు.సామాజిక, ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్రను పెంపొం దించేందుకు రుణాలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రుణాలను ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత , వేగం అవసరమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా మోడల్ CSC కేంద్రాలనుప్రవేశపెట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.
బ్యాంకులు, రుణగ్రహీతల మధ్యసమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చి, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్న చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బ్యాంకులదేనని అన్నారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలను సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని కలెక్టర్ స్పష్టంచేశారు. పథకాలలో పెండింగ్ ఉన్నచో యూనిట్లను త్వరగా గ్రౌండింగ్ చేయాలన్నారు.



జన సురక్ష పథకాలు పీఎం జే జే బి వై, పీఎం ఎస్ బి వై ప్రజాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు ,పి ఎం విశ్వకర్మ,పీ ఎం స్వనిధి, పీఎంఈజీపీ పథకాల్లో జాప్యం చేయకుండా వెంటనే మంజూరు చేయాలని బ్యాంకులను మరియు సంబంధిత శాఖలను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణధికారి శోభా రాణి, లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ, ఆర్‌బీఐ ఆఫీసర్ దెబోజిత్ , నాబార్డ్ డీడీఎం వినయ్
జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కృష్ణా , పిడీ మెప్మా రమేష్ ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విచారణకు విచ్చేసిన డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తరును కలిసిన దేవరకొండ ఎమ్మార్పీఎస్ నాయకులు

**దేవరకొండ డిసెంబర్ 11 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల ఏక సభ్య విచారణ కమిషన్ షెడ్యూల్ కులాల్లో ఉప వర్గీకరణ వివరణ కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో బహిరంగ విచారణకు విచ్చేసిన గౌరవ!! డాక్టర్ !!జస్టిస్ షమీమ్ అఖ్తర్ ని కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్వాల వెంకటయ్య చింతకుంట్ల మాజీ సర్పంచ్ పంది శ్రీనివాస్ చిన్న పెల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి ఇంచార్జ్ ఎదుర్ల ఎల్లయ్య ఎమ్మార్పీఎస్ దేవర కొండ డివిజన్ నాయకులు మారుపాక గోపాలు రమణమ్మ పల్లి వెంకటయ్య మాదిగ ప్రతినిధి కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది, అనంతరం మారుపాక గోపాల్



మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం చరిత్ర త్మకమైన తీర్పును గౌరవిస్తూ దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని అన్నారు, భారతదేశంలో %బాజ% రిజర్వేషన్ల వల్ల కొన్ని వర్గాలు మాత్రమే అభివృద్ధి చెందాయని అన్నారు, 341ఆర్టికల్ సవరించి వర్గీకరణ చేయలని అనేక పోరాటాలు దండోరా ఉద్యమం నిర్వహించింది అని అన్నారు,కొన్ని వర్గాలు తీసుకున్న నిర్ణయాల వల్లనే తమ హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు ,అందులోనే భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిగలకు ఉద్యోగ రాజకీయ ఆర్థిక అంశాలలో అన్యాయం జరిగింది కాబట్టి ఎస్సీ వర్గీకరణ చేయాలని అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయాలని ఆయన కోరారు.



## హౌసింగ్ బోర్డు అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులలో నాణ్యతను పాటించాలి

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):**
హౌసింగ్ బోర్డు కాలనీలో గత నెలరోజులుగా నడుస్తున్నటువంటి అండర్గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనుల నేడు టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పంచాయత్రాజ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు
ఇ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా జరుగుతున్న అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనుల విషయంలో నాణ్యతను పాటించి త్వరగా పూర్తి చేయాలని సీసీ రోడ్డును కూడా నాణ్యతతో కూడిన పనిని చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు దాదాపు డ్రైనేజీ సమస్య పరిష్కారం అయ్యే విధంగా పనులు సాగుతున్నాయని ప్రభుత్వం నుండి ఇంకా ఏవైనా పనులు మిగిలి ఉంటే వాటికి నిధులు తీసుకువస్తామని అన్నారు
ఇట్టి కార్యక్రమంలో ఏఈ ప్రసాద్ కాంట్రాక్టర్ సూదగాని మల్లేష్ , నాయకులు శేఖర్,పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల స్థితిగతులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**నల్లగొండ టౌన్ డిసెంబర్ 11 (వార్త వేదిక సూర్య):**
ఎస్సి వర్గీకరణ అంశం పై జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు న్యాయ వాది తల్లమల్ల హసేన్ తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషనర్ జస్టిస్ శమిమ్ అక్తర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా హసేన్ మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ పై ఆగస్టు ఒకటవ తేదీన గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనలను ఆర్టికల్ 341 సవరిస్తూ పార్లమెంటులో చట్టం చేసిన తర్వాత అన్ని రాష్ట్రాల్లో అమలు చేయుటకు సాధ్యమవుతుందన్నారు, 75 సంవత్సరాల స్వాతంత్ర కాలంలో ఎస్సీల స్థితిగతులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్వేత పత్రం విడుదల చేయాలని, షెడ్యూల్ కులాలలో అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించి వారికి ప్రత్యేక కార్యచరణ చేయాలని కోరారు, ఎస్సీ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రాజ్యసభ సభ్యులు లోక్సభ సభ్యులు తో ప్రత్యేకంగా సమావేశపరిచి వర్గీకరణ అంశాన్ని చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు, ఎస్సీ రిజర్వేషన్లను 15% నుండి 25% వరకు జనాభా ప్రాతిపదికన పెంచాలని కోరినారులి. రాజకీయ కోణంతో వర్గీకరణ చేయవలసి వస్తే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలలో అత్యంత వెనుకబడిన కులా లను ఒక గ్రూపుగా, కొంతమేరకు అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్న మాదిగ, మాల కులాలను ఒక గ్రూపుగా చేర్చాలని. అదేవిధంగా



ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేయుటకు అత్యంత వెనుకబడిన ఎస్సీ కులాలకు ఒక కార్పొరేషన్, మాల , మాదిగ కులాలకు వేరువేరుగా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








# వినతి పత్రం అందజేత

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 11(వార్తా వేదిక సూర్య):** ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా జస్టిస్ షేమీమ్ అక్తర్ ఆద్వర్యంలో కమిషన్ కు దళిత వికాస్ సేవా సంఘం అధ్యక్షులు కృష్ణ వికాస్ మేకల కృష్ణయ్య బుదవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల యాదగిరి, మేకల లవకుశ, రేకల సైదులు , భత్తుల సైదులు మొదలగువారు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను విగ్రహాన్ని దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**దేవరకొండ డిసెంబర్ 11 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ దేవరకొండ నియోజకవర్గకన్వీనర్ జిల్లా రాములు ఆధ్వర్యంలో.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం దామాయిగూడ మున్సిపాలిటీ లోని రాజీవ్ గృహ కల్ప వద్ద ఓ దుండగుడు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం నీ దూషిస్తూ



కొడుతూ హేళన చేసి వీడియో వాట్సాప్ పెట్టి నా వ్యక్తి పైన రాజా ద్రోహం కేసు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం నాడు నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రం పోలీస్ స్టేషన్ SIకి కంప్లీట్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డాక్టర్ బుర్రి వెంకన్న జిల్లా నాయకులు ధర్మపురం శీను డివిజన్ నాయకులు ఆడెపు శోభన్ కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్ కందుల చంటి వస్కుల అనిల్ అనేపాక సంజీవ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబుపై హత్యాయత్నం కింద కేసు నమోదుచేయాలి

**- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్లగొండ, డిసెంబర్ 11 (వార్త వేదిక సూర్య):** జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబుపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు, బుధవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా గొంతుకలైన జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. 78 ఏళ్ళ వయసులో మోహన్ బాబు తన విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి ఓ జర్నలిస్టుపై దాడి చేయడం దుర్మార్గం అన్నారులిబౌన్సర్లతో రౌడీయిజం చేయడంపై పోలీసులు ఇంకా కేసు పెట్టక పోవడంపై ఆయన ఆశ్చర్య వ్యక్తం చేశారు.. ఇలాంటి ఘటనాలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టులకు రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబుపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే జర్నలిస్టులకు మద్దతుగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



# గ్రామాల అభివృద్దే మా ప్రథమ లక్ష్యం

**- ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్**

**మిర్యాలగూడ డిసెంబర్ 11 (వార్త వేదిక సూర్య):** మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,అధికారులు , గ్రామస్థులు మరియు నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రధాన స్థానం ఇస్తుంది, ఈ ప్రజా పాలనలో నాకు ఇచ్చిన ఈ బాధ్యత పూర్తయ్యే వరకు ప్రతీ గ్రామాల్లో సీసీ రోడ్లు ఉండే విధంగా పని చేస్తానని అన్నారు,అలాగే గ్రామాల్లో కుల, మత పార్టీలకు అతీతంగా ఒక గ్రామ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయించి వారి ద్వారా గ్రామ అవసరాలను తెలుసుకొని ప్రతిఒక్క గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.ఎల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# ఏబిసిడి వర్గీకరణ ధర్మబద్ధమైనది...

## ఉపకులాలాలకు వర్గీకరణతోనే న్యాయం పందుల సైదులు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 11( వార్త వేదిక సూర్య):** అందరికి సమ న్యాయం జరుగుటకై జనాభా ధామాషా ప్రాతిపదికన ఎస్సీ.ఏ.బి.సి.డి వర్గీకరణ వేగవంతం గా అమలు చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు ఏకసభ్య కమిషన్ ను కోరారు. బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంకు వచ్చిన ఎస్సీ(షెడ్యూల్ కులాల) వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ జస్టిస్ డాబీషమీమ్ అక్తర్ కి వర్గీకరణ ఆవశ్యకతకు సంబంధించిన వివరాలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమిషన్ తో సవివరంగా మాట్లాడం జరిగింది. ఈ సందర్భంగా పందుల సైదులు మాట్లాడుతూ డా:అంబేద్కర్ గారి ప్రకారం సామాజిక న్యాయం అనేది మానవులందరి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం కోసం నిలుస్తుందని ఆ కోణంలో అణగారిన వర్గాల దుస్థితిని చూసి,తను అనుభవించిన వివక్షతలను ఆధారం చేసుకొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తన వాగ్దాటిని పెంచి,అన్యాయం,అసమానతలు, వివక్షతలకు గురైన అణగారిన,నిరాడంబర వర్గాల కోసం "సామాజిక న్యాయం" కోసం తన ధ్యేయాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేసారు. సామాజిక న్యాయ ప్రాతిపదికగా జనాభా దామాషా ప్రకారం లోతైన అధ్యయనం చేసి 1970 దశకంలోనే ప్రభుత్వం బి.సిల లోని 112 కులాలను ఏ,బి,సి,డి వర్గీకరణ చేయడం జరిగినదని.బి.సిలు అనాటి నుండి వారి వారి రిజర్వేషన్ శాతం ఆధారంగా విద్య, ఉద్యోగాలలో ఫలాలను



అనుభవిస్తున్నారన్నారు.ఇదే ప్రాతిపదికగా షెడ్యుల్ కులాలకు సంబంధించిన అందులో అణిచివేయబడిన వివక్షతకు గురవు తున్న ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా కుంగిపోతున్న ఉప కులాలు ఏబిసిడి వర్గీకరణ చేయాలని మూడు దశాబ్దాలకు పైగా పోరాటం చేస్తున్నాయన్నారు. రాజ్యాంగ పరిధిలో ఈ పోరాటం ధర్మమైనది,న్యాయమైనది.

ఎస్.సి ఏ బి సి డి వర్గీకరణ న్యాయమైన సమస్య అని పలు సందర్భాలలో పలు కమిటీలు, పలు కమిషన్‌లు నివేదికలతో సహా నిరూపించిన విషయాన్ని ప్రస్తావించారు.

### కమిషన్‌కు మా సూచనలు/సలహాలు

1. రాజ్యాధికారానికి విద్యకు ఉద్యోగాలకు సమాజానికి దూరమవుతున్న ఎస్సీ ఉప కులాల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించాలి.
2. ఎస్.సి ఉప కులాలకు ప్రత్యేకమైన రక్షణను కల్పించాలి.
3. ఎస్.సి కుల గణన ప్రక్రియ ను ప్రారంభించాలి.
4. మాదిగ,మాలలకు తహశీల్దార్ లు కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్న విధంగానే ఉప కులాలకు కూడా ఇవ్వాలి.ఉప కులాలకు ఆర్డీఓ ఇవ్వడం ద్వారా వారి సంఖ్య లెక్కలోకి రావడం లేదు.
5. రాజకీయంగా ఉప కులాలకు చట్ట సభలలోను,స్థానిక సంస్థలలోను ప్రాతినిధ్యం దక్కేలా ప్రయత్నం చేయగలరు.
6. రాష్ట్ర స్థాయిలో నియమించబడే ఎస్సీ కమీషన్‌లో ఉప కులాలకు సంబంధించిన వారిని కనీసం సభ్యులుగానైనా నియమించాలి. తద్వారా ఆ కులాల హక్కులను కాపాడుకోవడం గాని వారికి రక్షణలు కల్పించడంలో గాని క్రియాశీలకమైన పాత్ర పోషించే అవకాశం ఉంటుంది.
7. బీసీ ఉప కులాలకు కార్పొరేషన్ పదవులు ఇచ్చినట్లుగానే ఎస్సీ ఉప కులాలలో కూడా కొన్నింటికైనా కార్పొరేషన్ లను ఏర్పాటు చేయాలి.
8. షెడ్యూల్ కులాలోని ఉప కులాల వృత్తులకు చేయూత నివ్వడంతో పాటు,వారి సాంప్రదాయాలను గౌరవిస్తూ కాపాడే దిశగా నిర్ణయాలు తీసుకోవాలి.
9. షెడ్యూల్ కులాల ఉపకులాలకు సంబంధించిన లక్ష లాదిమంది బిక్షాటన చేస్తూ సంచార జీవులుగా బతుకు బండిని ఈడుస్తున్నారు.

శాశ్వతమైన నివాసాలు లేవు. అలాంటి వారికి గౌరవప్రద మైన జీవితాన్ని అందించే దిశగా ప్రత్యేకమైనటువంటి నివాస వసతి సదుపాయాలు కల్పించే విధంగా నిర్ణయం తీసుకోగలరు.

10. మరింత సమగ్రమైన అధ్యయనం చేసి షెడ్యూల్ కులాలలోని బక్కచిక్కిన కులాలను బాహ్య ప్రపంచం ముందుకు తీసుకురావలసిందిగా విజ్ఞప్తి.

ఎస్సీ ఉపకులాలలోని అందరికీ సమన్యాయం జరగాలంటే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదికగా విజ్ఞప్తి చేసామన్నారు.

సామాజిక అధ్యయన వేదికలు కమిషన్ లు కూడా ఇది న్యాయమైన డిమాండ్ అని రూఢీ చేసాయన్నారు.ఈ విషయాలు మనందరి జీవన గమనంలో ప్రత్యక్షంగా ఉన్నయే అన్నారు.పలు అధ్యయనాలు మాదిగ ఉపకులాలు విద్యా పరంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడినట్లు పూర్తిగా ఆధారాలతో సహా బహిరంగపరిచినాయి. 2000-2004 సంవత్సరాల మధ్య కాలంలో వర్గీకరణ అమలు కావడంతో 22000 ప్రభుత్వ ఉద్యోగాలు మాదిగ మరియు ఉప కులాలు పొందినట్లు,తదనంతరం తీవ్రంగా నష్టపోయినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయన్నారు.

అనేక అధ్యయనాల ఆధారంగా,చర్చల ఆధారంగా సుదీర్ఘ కాలం తర్వాత గౌరవ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఆగస్టు 1న 2024న ఎస్.సీ వర్గీకరణ చేయడం న్యాయ బద్దమే అని తీర్పు ఇస్తూ అన్ని రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ తీర్పును భారతదేశమంతట ఉన్న అనేక రాజకీయ పార్టీలు,పౌర సమాజ సంస్థలు స్వాగతించాయన్నారు. భారత రాజ్యాంగం హమీపడ్డ ప్రజాస్వామ్యాన్ని,సామాజిక న్యాయాన్ని అణిచివేయబడుతున్న వర్గాలకు అందించడం ద్వారా ఈ సమాజం నాగరికమైనదని నిరూపించుకునే అవకాశం ఉందన్నారు.ఇప్పటికే ఎస్.సి ఉపకులాలు సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకోవడంలో స్వల్ప స్థాయికి పడిపోయాయి. జనాభా దామాషా ప్రకారం వారి సంక్షేమ ఫలాలు వారికి అందకపోతే తిరిగి ఆ కులాలు,ఆ సమాజం ఎప్పటికీ బతుకు దెరువు పొందలేవు అన్నారు.కాబట్టి భారత రాజ్యాంగం పరిధిలో వారికి అవకాశాలు కల్పించడం అంటే వారి జీవించే హక్కును వారికి వర్తింప చేయడమే అన్నారు.షెడ్యూల్ కులాలలో వివక్షతకు,అవమానాలకు గురవుతున్న వారి యొక్క జీవించే హక్కుకు భరోసా ఇచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటారని ఆశిస్తున్నాం అన్నారు.

అసమానతలకు బలాన్ని చేకూర్చే దిశగా కొన్ని శక్తులు వర్గీకరణకు అడ్డుపడుతున్నాయని,ఇది అంబేద్కర్ ఆలోచనలకు విరుద్ధమైన విఘయం అన్నారు.






# మోహన్ బాబు వెంటనే జర్నలిస్టులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి**

**నల్లగొండ, డిసెంబర్ 11( వార్త వేదిక సూర్య):** విధుల్లో ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడానికి ప్రెస్ క్లబ్ నల్గొండ తీవ్రంగా ఖండిస్తుందని, మోహన్ బాబు వెంటనే జర్నలిస్టులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి లు డిమాండ్ చేశారు, ఈనెల 10న హైదరాబాద్లో విధుల్లో ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం ప్రెస్ క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం గడియారం సెంటర్లో రాస్తారోకో చేపట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవరేజ్ చేస్తున్న జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. మోహన్ బాబు వెంటనే



జర్నలిస్టులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకసారి పబ్లిక్ డొమైన్ లోకి వచ్చాక జరుగుతున్న పరిణామాలను ప్రజలకు అందించడం జర్నలిస్టుల బాధ్యతని వారు తెలిపారు. ఇక్కడ మోహన్ బాబు, అతని బాన్సర్లు చేసిన దాడిలో పలువురు జర్నలిస్టులో తీవ్రంగా గాయపడ్డారని వారు గుర్తు చేశారు. జర్నలిస్టులపై జరిగిన దాడిని ప్రెస్ క్లబ్ నల్లగొండ తీవ్రంగా ఖండిస్తుందని మోహన్ బాబుపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారి డిమాండ్ చేశారు, మోహన్ బాబును అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ బాధ్యులు మాధురి యాదగిరి, జూలకంటి అశోక్ రెడ్డి, నేతి ఉపేందర్, పిట్టల రామకృష్ణ, దొమ్మాటి విజయ భాస్కర్, మట్టయ్య, రవీందర్ రెడ్డి, లింగయ్య, కట్టా సుధాకర్, గోలి విజయ్ కుమార్ తెలుగమల్ల దశరథ, కంది శ్రీను, భాస్కర్, అశోక్ కుమార్, వెంకన్న, భవాని ప్రసాద్, స్రవంతి, మల్లేష్, శ్రీధర్, కుశలవ చారీ, ముప్పా రేవన్ రెడ్డి, బోయపల్లి రమేష్, కంచర్ల అంజయ్య, హేమంత్ రెడ్డి, చేపూరి రవి, లక్ష్మణ్, ఎండి కలీం, రవి, రాంప్రసాద్, ఎల్ సత్యం, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనం పెంచుతూ జీవో విడుదల చేయాలి

## కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ఇచ్చిన హామీని అమలు చేయాలి : పోలే సత్యనారాయణ

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 11( వార్త వేదిక సూర్య):** జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు వేతనం పెంచుతూ జీవో విడుదల చేయాలని,తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం నల్లగొండ పట్టణంలోని పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల లోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పథకంలో ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి కార్మికులకు సకాలంలో బిల్లులు రాక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక అనేక అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో బిల్లులు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్ పెంచి, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెనూ ఛార్జి పెంచకపోవడం బాధాకరమని అన్నారు.నిత్యవసర ధరలు విపరీతంగా పెరుగుతున్న కారణంగా కార్మికులపై అదనపు భారం పడుతుందని ఆదనపు భారం తగ్గించడానికి ఒక్కొక్క విద్యార్థికి స్లాబ్ రేటు 25/- రూపాయల చొప్పున నిర్ణయించి అమలు చేయాలని, గుడ్లు అంగన్వాడి కేంద్రాల మాదిరిగా సరఫరా చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూపాయలు పదివేల వేతనం అమలు చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచారని ఆ హామీని ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జీవో విడుదల చేసి కార్మికులకు వేతనం అమలు చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలలో భాగంగా డిసెంబర్ 16, 17 తేదీలలో కార్మికుల పెండింగ్ వేతనాలు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలుకై చలో కలెక్టరేట్ 48 గంటల ధర్నా, వంటావార్పు కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

సిఐటియు జిల్లా నాయకులు అద్దంకి నరసింహ.. మాట్లాడుతూ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం, కాటన్ దుస్తులు డ్రెస్ కోడ్ గా,గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. వంట షెడ్లు లేనిచోట వెంటనే వంట షెడ్లు నిర్మించి ఇవ్వాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, దండ పుష్పలత, ఇందిర, చుక్క సైదమ్మ, దాసరి ఎల్లమ్మ, తక్కెళ్ళ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి

**- జిల్లా అధ్యక్షుడు మొలుగూరి కృష్ణ**



**నల్లగొండ డిసెంబర్ 11 (వార్త వేదిక సూర్య):** సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సంఘాలు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలియజేశారు, అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ మరియు బొమ్మగాని రాజు మాట్లాడుతూ విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా 19300 మంది జిల్లాలో దాదాపుగా 1100 మందిని వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారని గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు. సరైన వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు, సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసి పే స్కేల్ ను అమలు చేయాలని అదేవిధంగా ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు,

సమగ్ర శిక్ష ఉద్యోగులలో 61 సంవత్సరాల నుండి పదవి విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలని. ప్రభుత్వ విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించి సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రి ఎంగేజ్ విధానాన్ని ఎత్తివేయాల న్నారు, భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చెయ్యాలని కోరారు,ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రతినిధులు రాష్ట్ర అసోసియే ప్రెసిడెంట్ క్రాంతికుమార్ రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ , గౌరవ సలహాదారులు డి. నీలాంబరి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్ కొండ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15న గో విశ్వ కళ్యాణ్ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 11( వార్త వేదిక సూర్య):** సుభాష్ పాలేకర్ పద్ధతిలో వ్యవసాయం చేయదలచిన రైతులకు ఫిబ్రవరి 15 న హైదరాబాదులో లోని శంషాబాద్ దగ్గర శిక్షణ ఇవ్వడం జరుగుతుందని గో విశ్వ కళ్యాణ్ సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బోయపల్లి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు, బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులకు ఎకరానికి అతి తక్కువలో 4 లక్షల నుండి ఐదు లక్షల వరకు రాబడి వచ్చే విధంగా హైదరాబాదులో 10 రోజులపాటు విజయ రామారావు సమక్షంలో శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.



అదేవిధంగా రైతులు పండించిన పంటను మార్కెట్ రేట్ కంటే 500 రూపాయలు బోనస్ ఇచ్చి మా సంస్థ కొనుగోలు చేస్తుందని శిక్షణకు వచ్చిన రైతులకు సేంద్రియ వ్యవసాయం చేయడానికి ఆవులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతులకు తెలియపరిచేందుకు మండల అధికారుల ద్వారా సహాయం కోరుతున్నామని మండల అధికారులు రైతులకు తగిన సూచనలు ఇచ్చి మా సంస్థకు సహకారాలు అందించాలని కోరారు, శిక్షణకు వచ్చే రైతులకు రవాణా ఖర్చులు మాత్రమే భరించవలసి ఉంటుందని ఉచితంగా భోజన వసతి కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జనరల్ సెక్రెటరీ టీ సైదులు, దీక్షితులు స్వామి, విజయ్ ప్రతాప్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.





## భారత మాజీ రెజ్లర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే
# వినేష్ ఫోగట్ అరుదైన ఘనత

భారత మాజీ రెజ్లర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే వినేష్ ఫోగట్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్ వేదికగా ఈ ఏడాది అత్యధికమంది సెర్చ్ చేసిన భారత వ్యక్తుల్లో వినేష్ ఫోగట్ టాప్‌లో నిలిచారు. అత్యధిక మంది వినేష్ ఫోగట్ కోసం గూగుల్‌ను ఆశ్రయించారు. ఈ ఏడాది ముగుస్తున్న నేపథ్యంలో గూగుల్ తమ టాప్ ట్రెండింగ్స్‌ను విడుదల చేసింది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా భారత స్టార్ రెజ్లర్లు చేపట్టిన ఉద్యమంలో వినేష్ ఫోగట్ చురుకుగా పాల్గొన్నారు. ఈ ఉద్యమం భారత రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆ తర్వాత పారిస్ ఒలింపిక్స్‌లో వినేష్ ఫోగట్ తృటిలో బంగారు పతకాన్ని చేజార్చుకున్నారు. మహిళల 50 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరి రజత పతకం ఖాయం చేసుకున్న వినేష్ ఫోగట్ ఫైనల్‌కు ముందు అనర్హత వేటుకు గురయ్యారు. నిర్ణీత బరువు కన్నా 100 గ్రాములు అధిక బరువు ఉండటంతో వినేష్ ఫోగట్‌ను డిస్క్వాలిఫై చేశారు. దీనిపై ఆమె న్యాయ పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. దాంతో ఒలింపిక్ మెడల్ సాధించాలనే వినేష్ ఫోగట్ కల నెరవేరలేదు. ఒలింపిక్స్ అనంతరం రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికిన వినేష్ ఫోగట్.. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. దాంతోనే ఈ ఏడాదంతా వినేష్ ఫోగట్ వార్తల్లో నిలిచారు. దాంతో ఆమె పేరు టాప్ మోస్ట్ సెర్చ్‌డ్ జాబితాలో నిలిచింది. వినేష్ ఫోగట్ తర్వాత బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గురించి నెటిజన్లు ఎక్కువ సెర్చ్ చేశారు. ఈ ఏడాది అత్యధికంగా సెర్చ్ చేసిన టాప్-10 వ్యక్తుల జాబితాల్లో వినేష్ ఫోగట్, నితీష్ కుమార్‌తో పాటు చిరాగ్ పస్వాన్, హార్దిక్ పాండ్యా, టాలీవుడ్ పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, శశాంక్ సింగ్, పూనమ్ పాండే, రాధికా మర్చంట్, అభిషేక్ శర్మ, లక్ష్యసేన్‌లు ఉన్నారు. క్రీడల నుంచి వినేష్ ఫోగట్‌తో పాటు హార్దిక్ పాండ్యా, శశాంక్ సింగ్, అభిషేక్ శర్మ, లక్ష్యసేన్‌లు చోటు దక్కించుకున్నారు.



# చోటు కోల్పోయిన రోహిత్ శర్మ

ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో భారత బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయడంలో విఫలమయ్యారు. ముఖ్యంగా రోహిత్ శర్మ,విరాట్ కోహ్లీ లాంటి ప్రముఖులు అంచనాలను అందుకోలేకపోయారు, దీని ప్రభావం వారి ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌పై స్పష్టంగా కనిపించింది. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం,రోహిత్ శర్మ టాప్-30లో స్థానం దక్కించుకోలేకపోయాడు. ఆరు స్థానాలు దిగజారి 31వ స్థానానికి చేరుకున్నాడు. విరాట్ కోహ్లీ ఐదు స్థానాలు కోల్పోయి 20వ ర్యాంక్‌లో నిలిచాడు. యశస్వి జైస్వాల్ నాలుగో స్థానంలో కొనసాగుతుండగా, రిషభ్ పంత్ మూడు స్థానాలు దిగజారి 9వ ర్యాంక్‌కు పడిపోయాడు. శుభ్‌మన్ గిల్ ఒకస్థానం మెరుగుపరుచుకుని 17వ ర్యాంక్‌లో నిలిచాడు, అయితే నితీశ్ కుమార్ రెడ్డి ఆరు స్థానాలు ఎగబాకి 69వ స్థానాన్ని సాధించాడు. ఇంగ్లాండ్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (898) ఒక్క పాయింట్ తేడాతో జో రూట్ (897)ను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని చేపట్టాడు. భారత్‌తో పింక్ టెస్టులో అద్భుతమైన శతకం బాదిన ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ టాప్-10లో చేరాడు. అతను ఆరు స్థానాలు ఎగబాకి ఐదో స్థానంలో నిలిచాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు, కాగా అశ్విన్ ఒక స్థానం డౌన్ ఐదులో, రవీంద్ర జడేజా ఆరో స్థానంలో ఉన్నాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో పెద్దగా మార్పులు జరగలేదు. ఇక, ఆసీస్, భారత్ మధ్య మూడో టెస్టు డిసెంబరు 14న గబ్బా స్టేడియం వేదికగా ప్రారంభంకానుంది.





## బ్రిస్బేన్ టెస్ట్‌లో
## టీమిండియా
# గెలిచేనా?

ఆస్ట్రేలియా పర్యటనలో అడిలైడ్ టెస్టులో భారత క్రికెట్ జట్టు ఓటమి పాలైంది. దీంతో డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడేందుకు కూడా ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఎందుకంటే, ఒక్క ఓటమితో అగ్రస్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయింది. అయితే, భారత బ్యాటర్లు ఘోరంగా విఫలమవ్వడం ఆందోళన కలిగిస్తోంది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ భారత జట్టు 200 పరుగుల మార్కును కూడా అందుకోలేకపోయింది. ఆస్ట్రేలియా టూర్‌లో అడిలైడ్ టెస్టులో భారత క్రికెట్ జట్టు ఓడిపోయింది. పింక్ బాల్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్స్ ఘోరంగా విఫలమయ్యారు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ భారత జట్టు 200 పరుగుల మార్కును కూడా అందుకోలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు మాత్రమే చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 175 పరుగులు మాత్రమే చేయగలిగింది.ఫలితంగా మూడు రోజుల్లోనే భారత్ 10 వికెట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. దీంతో పెర్త్ టెస్టులో విజయం సాధించి



సిరీస్‌లో సాధించిన ఆధిక్యాన్ని భారత్ కోల్పోయింది. ఇప్పుడు మూడో టెస్టు బ్రిస్బేన్‌లో జరగనుంది. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు గత ఐదు టెస్టుల్లో భారత జట్టు బ్యాటింగ్ గణాంకాలు వెల్లడయ్యాయి. ఇది చూసిన అభిమానులు తలలు పట్టుకుంటున్నారు. గత ఐదు టెస్టుల్లో భారత జట్టు బ్యాటింగ్ ఘోరంగా నిరాశపరిచింది. వీటిలో న్యూజిలాండ్‌తో మూడు టెస్టులు, ఆస్ట్రేలియాతో రెండు టెస్టులు ఉన్నాయి. ఈ ఐదు టెస్టుల్లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ సగటు 15.28 మాత్రమే. రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప మెరుగుదల ఉన్నప్పటికీ ఈ సగటు 29.84గా ఉంది. గత ఐదు టెస్టుల్లో భారత్ 10 ఇన్నింగ్స్‌ల్లో ఆరింటిలో 200 పరుగులు కూడా చేయలేకపోయింది. ఈ కారణంగానే కివీ జట్టుపై 3-0తో వైట్‌వాష్ అయింది. జస్ప్రీత్ బుమ్రా అద్భుతమైన బౌలింగ్ పెర్త్‌లో విజయానికి దారితీసింది. అయితే, అతను అడిలైడ్‌లో వెనుకబడినప్పుడు, భారత్ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. గత ఐదు టెస్టుల్లో భారత బ్యాట్స్‌మెన్స్ ఎనిమిది అర్ధ సెంచరీలు, మూడు సెంచరీలు మాత్రమే చేయగలిగారు. తొలి ఇన్నింగ్స్‌లో రెండు అర్ధసెంచరీలు నమోదు కాగా ఎలాంటి సెంచరీ నమోదు కాలేదు. రెండో ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు, ఆరు హాఫ్ సెంచరీలు వచ్చాయి. ఈ సెంచరీలను సర్ఫరాజ్ ఖాన్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ నమోదు చేశారు.



# కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**- ఎంఈఓ రామావత్ నాగేశ్వరరావు**

**దేవరకొండ డిసెంబర్ 11 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని కొండమల్లేపల్లి మండల విద్యాధికారి రమావత్ నాగేశ్వరరావు అన్నారు. కస్తూరి ఫౌండేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ ఆధ్వర్యంలో బుధవారం కొండమల్లేపల్లి కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు డిక్షనరీ, నోటు పుస్తకాలు, కంబాక్స్ తదితర స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవలు అందించడం అభినందనీయమన్నారు .ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషి గిట్టక తప్పదని, ఈ లోపు మనం చేసే మంచి కార్యక్రమాలే ప్రజలలో గుర్తుండిపోతాయన్నారు .విద్యార్థులు మేము చేసే సేవలకు ప్రతిఫలంగా ఉన్నత విద్యను



అభ్యసించి, ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలనేదే మా లక్ష్యం అన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులకు కథల రూపంలో మంచి మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలకు స్వాతంత్ర సమరయోధులు ,దేశ నాయకుల చిత్రపటాలను అందజేశారు. ఉపాధ్యాయులకు జూట్ బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగేశ్వరరావును కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మహేష్, నవీన్ రెడ్డి, నరేందర్, జహంగీర్, కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము ,విప్పలపల్లి జితేందర్ యాదవ్, శ్రీనివాస్ టీచర్,మల్లేష్,లింగయ్య, పాఠశాల ఎస్ ఓ సరళ, దండు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఇకపై డాక్టర్స్ కాలనిలో ట్రాఫిక్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదు

**- ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్**

**మిర్యాలగూడ డిసెంబర్ 11(వార్త వేదిక సూర్య):** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు హాస్పిటల్స్ యూనియన్ మరియు మెడికల్ యూనియన్ మరియు పోలీస్ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనిలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది.. వాహనాలు అధికమంగా రోడ్డుపైనే పార్కింగ్ చేయడం వలన అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.



కావున ఈ సమస్యను అరికట్టాలి అంటే హాస్పిటల్ వారు మరియు మెడికల్ షాప్స్ వారి సహకారం చాలా కీలకం అలాగే పోలీస్ వారు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు,అలాగే హాస్పిటల్స్ వచ్చే ప్రజలు, సందర్శకులు కూడా సహకారం అందించాలని కోరారు,
త్వరగా డాక్టర్స్ కాలనిలో ట్రాఫిక్ సమస్య పూర్తిగా కట్టడి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని అన్నారు.

# రైతులకు పూర్తి సహకారం అందించాలి

**బ్యాంక్ మేనేజర్స్‌తో ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్**

**మిర్యాలగూడ డిసెంబర్ 11 (వార్త వేదిక సూర్య):** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు బ్యాంక్ మేనేజర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో రైతుల రుణమాఫీ విషయంలో బ్యాంక్ మేనేజర్స్ అందరూ రైతులకు సహకరించి వారికి కావాల్సిన సమాచారం అందిస్తూ



వారికి అవగాహన కలిగించాలి అని అన్నారు.

అలాగే మిర్యాలగూడ పట్టణంలోని ప్రతీ బ్యాంక్ ముందు రోడ్లపై వాహనాలు నిలపకుండా ట్రాఫిక్‌కి అంతరాయం కలగుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు,అలాగే ప్రతీ బ్యాంక్ నుంచి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి సి ఎస్ ఆర్ ఫండ్స్ అందజేసి మెరుగైన విద్య, వైద్యం అందించే విధంగా మిర్యాలగూడ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని అన్నారు.

# తనయుడి కోసం మైండ్ బ్లోయింగ్ స్కెచ్

నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఎట్టకేలకు వెండితెరకు పరిచయం అవుతున్న విషయం తెలిసింది. కొన్ని సంవత్సరాల నుంచి బాలయ్య అభిమానులు ఎప్పుడా ఎప్పుడా అని ఎదురుచూస్తుండగా ఎట్టకేలకు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో పరిచయం అవబోతున్నాడు. పురాణాలు, ఇతిహాసాల నుంచి స్ఫూర్తిగా తీసుకొని కథను తయారు చేసిన దర్శకుడు బాలయ్య తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు.

పాన్ ఇండియా సినిమాగా రూపుదిద్దుకోబోతోంది. దీనితర్వాత మోక్షజ్ఞ రెండో సినిమాను కూడా బాలకృష్ణ సిద్ధం చేసి ఉంచారు. ఎంతోమంది కథానాయకులను పరిచయం చేసిన వైజయంతీ మూవీస్ బ్యానరుపై ఈ చిత్రం నిర్మించబోతున్నారు. దర్శకుడిగా నాగ్ అశ్విన్ అశ్వనీదత్ నిర్మాతగా వ్యవహరించే ఈ సినిమాకు దర్శకుడు ఎవరో కాదు.. ఆయన అల్లుడు.. కల్కి డైరెక్టర్ అయిన నాగ్ అశ్విన్.

ఈ కాంబినేషన్ ను ఇంతవరకు ఎవరూ ఊహించలేకపోయారు. నాగ్ అశ్విన్ మోక్షజ్ఞ కోసం ఎటువంటి కథ తయారుచేస్తాడా అనే ఉత్కంఠలో అభిమానులున్నారు. దీంతో మొదటిసినిమాతోపాటు మరో బ్లాక్ బస్టర్ కొట్టడం ఖాయమంటున్నారు. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తీయబోయే సినిమాను శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్, లెజెండ్ సినిమాస్ బ్యానర్ పై చెరుకూరి సుధాకర్, మతుకుమల్లి తేజస్విని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా 'ఫంకీ'



వైవిధ్యమైన కథలు,పాత్రలతో ప్రేక్షకుల మనసు గెలుచుకుంటున్న మాస్ కా దాస్ విశ్వక్ సేన్, తన తదుపరి చిత్రం కోసం బ్లాక్ బస్టర్ దర్శకుడు అనుదీప్ కె.వి తో చేతులు కలిపారు. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ గా తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఫంకీ' అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. హైదరాబాద్‌లో నటీనటులు మరియు సాంకేతిక బృందం సమక్షంలో ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. దర్శకుడు నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టగా, దర్శకుడు కళ్యాణ్ శంకర్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నిర్మాత ఎస్. నాగవంశీ స్క్రిప్ట్‌ను చిత్రబృందానికి అందజేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక పోస్టర్ ఆకట్టుకుంటోంది. ప్రేమ గుర్తులతో, చూడగానే అందరి దృష్టిని ఆకర్షించేలా ఫంకీ టైటిల్ ను డిజైన్ చేసిన తీరు బాగుంది. ఆ టైటిల్ డిజైన్‌తో పాటు, పోస్టర్ మీద రాసి ఉన్న 'ఫ్యామిలీ ఎంటర్‌టైనర్' అనే పదాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫంకీ సినిమా ప్రేమ, వినోదంతో కూడిన ఓ మంచి కుటుంబ కథా చిత్రమనే భావన పోస్టర్ చూస్తే కలుగుతోంది. విశ్వక్ సేన్, అనుదీప్ కలయికపై ఉండే అంచనాలకు తగ్గట్టుగా, ఫంకీ చిత్రం పూర్తిస్థాయిలో ప్రేక్షకులను మెప్పించేలా ఉంటుందని నిర్మాతలు హామీ ఇచ్చారు. వినోదాన్ని పంచడంలో దర్శకుడు అనుదీప్ ది విభిన్న శైలి.

# 'బచ్చలమల్లి' వెరీ మీనింగ్ ఫుల్ క్యారెక్టర్ చేశా..

**- అమృత అయ్యర్**

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి'. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అమృత అయ్యర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చలమల్లి ప్రాజెక్ట్ లోకి ఎలా వచ్చారు**

-హనుమాన్ షూట్ చేస్తున్నపుడు ఈ కథ విన్నాను. స్క్రిప్ట్, క్యారెక్టర్ చాలా నచ్చింది. ఇందులో క్యారెక్టర్ కి కథలో చాలా ఇంపార్టెన్స్ వుంది.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది**

-80లో బ్యాక్ డ్రాప్ లో జరిగే కథ ఇది. టౌన్ అమ్మాయి అయినప్పటికీ సిటీ కల్చర్ వున్న క్యారెక్టర్ లో కనిపిస్తాను. తను చాలా సెన్సిటివ్, వెరీ ఎమోషనల్ క్యారెక్టర్. ఫ్యామిలీకి చాలా ఇంపార్టెన్స్ ఇచ్చే అమ్మాయి. ఇందులో నాకు, నరేష్ గారి మధ్య మంచి ఎమోషనల్ సీన్స్ వున్నాయి. ఇప్పటివరకూ నేను చేసిన క్యారెక్టర్స్ కి డిఫరెంట్ గా ఉంటుంది.

**నరేష్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది**

-నరేష్ గారు అద్భుతమైన యాక్టర్. ఎలాంటి ఎమోషనైనా పండించగలరు. ఆన్ స్క్రీన్ అగ్రెసివ్ క్యారెక్టర్ వుంటుంది. కానీ అఫ్ స్క్రీన్ ఆయన చాలా సాఫ్ట్ పర్సన్. చాలా ఫ్రెండ్లీ. ఆయనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్ పీరియన్స్.





**హనుమాన్ తర్వాత మీ కథ ఎంపిక ఎలాంటి మార్పు వచ్చింది**

-మొదటి నుంచి మీనింగ్ ఫుల్ క్యారెక్టర్స్ చేయాలనేదే నా ఆలోచన. బచ్చలమల్లి లో కూడా చాలా మంచి పాత్ర. చాలా మంచి ఎమోషన్స్, కంటెంట్ వున్న సినిమా ఇది. తప్పకుండా మంచి హిట్ అవుతుంది.

**డైరెక్టర్ సుబ్బు గారి గురించి**

సుబ్బు గారు చాలా క్లియర్ విజన్ వున్న డైరెక్టర్. చాలా ఫోకస్ గా వుంటారు. ఎమోషన్స్ ని చాలా అద్భుతంగా తీశారు. బచ్చల మల్లి ఎమోషనల్ డ్రామా. ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది.






# వెయ్యికోట్లు రాబట్టిన సినిమాలివే

భారత సినిమా చరిత్రలో 1000 కోట్ల గ్రాస్ మార్క్‌ను అధిగమించడం అనేది ఇప్పుడు ప్రతీ పాన్ ఇండియా మేకర్స్ కు మొదటి టార్గెట్. ఇక టాలీవుడ్ సినిమాలకు ఇది సాధ్యం అవుతుందని ఎవరు ఊహించలేదు. కొన్నేళ్ల క్రితం వరకు బాలీవుడ్ సినిమాలే బాక్సాఫీస్ ను ఏలాయి. ఇక బాహుబలి నుంచి సౌత్ సినిమాలు ఆ టార్గెట్ ను అందుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. ఇక బాహుబలి 2 అనంతరం ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్ 2 వంటి సినిమాలు ఈ మార్క్‌ను అధిగమించడమే కాదు, కొత్త రికార్డులను సృష్టించాయి. అయితే ఇప్పుడు ఆ రికార్డులను కొత్త దశకు తీసుకెళ్లిన చిత్రం పుష్ప 2: ది రూల్. అల్లు అర్జున్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా కేవలం ఆరు రోజుల్లోనే 1000 కోట్ల గ్రాస్ మార్క్‌ను చేరి అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఇండియన్ ఫిల్మ్‌గా నిలిచింది.

పుష్ప 2: ది రూల్ సునామీని ఇండియన్ బాక్సాఫీస్‌తో పాటు అంతర్జాతీయ బాక్సాఫీస్ కూడా ఎదుర్కొంటోంది. కేవలం ఆరు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా 1000 కోట్ల గ్రాస్‌ను రాబట్టి ఇండియన్ సినిమాల్లోనే అత్యంత వేగంగా ఈ క్లబ్‌లో చేరిన చిత్రంగా రికార్డు సృష్టించింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇక పాత రికార్డులను సైతం తుడిచిపెట్టింది. అంతకుముందు ఈ ఘనత బాహుబలి 2కి దక్కింది. బాహుబలి 2 సినిమా 10 రోజుల్లో 1000 కోట్ల మార్క్‌ను దాటింది. ఆ తర్వాత ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్ 2 సినిమాలు ఈ ఘనతను 16 రోజుల్లో అందుకున్నాయి. కాగా, షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ 18 రోజుల్లో 1000 కోట్ల గ్రాస్ మార్క్‌ను చేరింది. ఆ తర్వాత పఠాన్ సినిమా 27 రోజుల్లో ఈ ఘనత సాధించి, అదే ఏడాది బాలీవుడ్‌ను రిప్రజెంట్ చేసింది. కానీ పుష్ప 2 ఈ లెక్కలన్నింటినీ కొత్త ఎత్తుకు చేర్చింది. పుష్ప 2 కోసం ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్ రికార్డులను బ్రేక్ చేసే స్థాయిలో ఉంది. సుకుమార్ తన డైరెక్షన్‌తో ఈ సినిమాను పాన్-ఇండియా హిట్‌గా మార్చాడు. ముఖ్యంగా మాస్ మరియు క్లాస్ ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ దగ్గర సునామీ సృష్టిస్తోంది. ఈ సినిమాలో అల్లు అర్జున్ నటన, మ్యూజిక్, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఈ చిత్రానికి పుష్ప 1 క్రేజ్



ఎంతగానో హెల్ప్ అయ్యింది. దీంతో హిందీలో బాక్సాఫీస్ లెక్కలు జెట్ స్పెస్ లో దూసుకుపోతున్నాయి. ఇకపై 1000 కోట్ల క్లబ్‌లో చేరే సినిమాల సంఖ్య పెరుగుతుండడం చూస్తుంటే, టాలీవుడ్ సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయిలో ఎదుగుతున్నట్లు స్పష్టమవుతోంది.

పుష్ప 2 సాధించిన రికార్డు ఇతర దర్శకులకు, నటులకు స్ఫూర్తిగా నిలుస్తుంది. అల్లు అర్జున్, రష్మిక మందన్న ఈ సినిమా ద్వారా తమ కెరీర్‌లో మరో బిగ్గెస్ట్ రికార్డ్ అందు కున్నారు. మొత్తానికి, పుష్ప 2 తన శక్తిని ప్రపంచానికి చాటింది. 1000 కోట్ల క్లబ్‌ను అత్యంత వేగంగా చేరిన ఈ చిత్రం, ఇండియన్ సినిమాకు గర్వకారణంగా నిలిచింది. మరి టోటల్ గా ఈ నెంబర్ ఇంకా ఎంతవరకు వెళు తుందో చూడాలి.




# మొదలైన దండోరా

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం 'కలర్ ఫోటో'.. బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్ మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని మరో సిని మాకు శ్రీకారం చుట్టారు. ఈ నిర్మాణ సంస్థలో 'దండోరా' సినిమా రూపొందనుంది. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కబోతున్న ఈ మూవీ ఫిల్మ్ నగర్‌లోని రామా నాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలను లాంఛ నంగా పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమానికి పలువురు సెలబ్రిటీలు హాజరై చిత్ర యూనిట్‌ను అభినందించారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత సాహు గారపాటి క్లాప్ కొట్టగా.. బేబీ నిర్మాత ఎస్ కే ఎన్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. యంగ్ ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగవంశీ గౌరవ దర్శకత్వం వహించారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో 'దండోరా' సినిమాను రూపొందిం చనున్నారు. మన పురాతన ఆచారాలు, సాంప్రదాయా లను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమా తెరకెక్కనుంది. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, రాహుల్ రామకృష్ణ, రవికృష్ణ, మనీక చిక్కాల, అనూష తదితరులు ప్రధాన పాత్రలతో మెప్పించనున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు.




# పెళ్లిలో అదిరిపోయే స్టెప్పులేసిన శోభిత

అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ జంట ఈ నెల 4న వివాహంతో ఒకటయ్యారు. అన్నపూర్ణ స్టూడియోలో కొద్దిమంది బంధువులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రస్తుతం శోభితకు సంబంధించిన వీడియో నెట్టింట్ వైరల్‌గా మారింది. పెళ్లి కూతురు గెటప్‌లో ఉన్న శోభిత పాటకు స్టెప్పులేసింది. అల్లు అర్జున్ 'సరైనోడు' చిత్రంలోని 'బ్లాక్ బస్టర్' సాంగ్‌కు స్టెప్పులేసింది.

ఈ సందర్భంగా శ్రద్ధా నాకు పెళ్లవుతోంది.. నాకు సిగ్గేస్తోందంటూ.. అదే సమయంలో ఈ పాట ప్లే కావడంతో శోభిత స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతున్నది. ఈ వీడియోను చూసిన పలువురు శోభితను ప్రశంసించారు. పెళ్లిని బాగా ఎంజాయ్ చేశారని.. సంతోషంగా కనిపిస్తున్నారని పలువురు కామెంట్స్ చేయగా.. సింప్లీ సూపర్బ్ డ్యాన్స్ అంటూ మరికొందరు స్పందించారు. సమంతతో నాగ చైతన్య విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత శోభితతో రిలేషన్‌లో ఉన్నారు. ఈ క్రమంలో ఈ నెల 4న సంప్రదాయబద్ధంగా పెళ్లి చేసుకున్నారు. పెద్దగా సందడి లేకుండా సింపుల్‌గా పెళ్లి చేసుకున్నారు.

# దూసుకుపోతున్న డుగ్గు డుగ్గు బుల్లెట్ బండి

తెలుగు ప్రేక్షకులకు జయతి పేరును ప్రత్యేకంగా పరిచయం చేయవలసిన అవసరం లేదు. ఒకప్పుడు జెమినీ మ్యూజిక్ లో వెన్నెల అనే షో ద్వారా వీడియో జాకీగా అలరించిన జయతికి అప్పట్లో చాలా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది. విపరీతమైన ఫాలోయింగ్ ఉండటం మాత్రమే కాదు, ఆంధ్ర మాధురి దీక్షిత్ లా ఉంది అంటూ ఆమె అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తూ ఉండేవారు. ఇక వీడియో జాకీగా పనిచేసిన తర్వాత ఆ అమ్మడు సినిమాల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. అది కూడా నిర్మాతగా. తన సొంత నిర్మాణ సంస్థలో, లచ్చి అనే హారర్ కామెడీ జానర్ సినిమాను



నిర్మిస్తూ అదే సినిమాలో హీరోయిన్గా కూడా నటించింది.

ఆ అనంతరం కాస్త గ్యాప్ తీసుకున్న ఆమె ఇప్పుడు ఆల్బమ్ సాంగ్స్ చేస్తూ నటనకు మళ్లీ దగ్గరవుతోంది. తాజాగా డుగ్గు డుగ్గు బుల్లెట్ బండి అనే ఒక ఆల్బమ్ సాంగ్ తో ఆమె ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్టు అందుకుంది. నివృతి వైబ్స్ యూట్యూబ్ ఛానల్ లో రిలీజ్ అయిన ఈ సాంగ్ ట్రెండింగ్‌లో ఉంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**